

కలెక్టర్ల సదస్సులో మంత్రి రాంప్రసాద్రెడ్డి

ప్రభాత
# కడప-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
గురువారం 18 డిసెంబర్ 2025

## 20న మెగా జాబ్ మేళా

బద్వేలు , డిసెంబర్ 17, ప్రభాతవార్త

ఈనెల 20వ తేదీన మెప్మా ఆధ్వర్యంలో కడపలోని మున్సిపల్ హైస్కూల్ గాంధీ నగరలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు బద్వేలు నియోజకవర్గ టీడీపీ యువనేత రితేష్ కుమారెడ్డి, మరియు మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డిలు పేర్కొన్నారు. యువత సద్వినియోగం చేసుడవాలనీ వారు పేర్కొన్నారు ఈమేరకు మెప్మా ఆధ్వర్యంల నిర్వహించే ఈ జాబ్ మేళా పోస్టర్లను బుధవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ జాబ్ ళాను 10వతరగతి , ఇంటర్ డిప్లమా, నర్సింగ్ తదితర కోర్సులు చేసిన వారు చదివిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.





మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

4వ పేజీలో

# ఉద్యాన సాగులో జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా చర్యలు

కడప, డిసెంబర్ 17, ప్రభాతవార్త

వ్యవసాయ,ఉద్యాన పంటల సాగులో వైయస్సార్ కడప జిల్లా రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిచేలా సాగుబడి విస్తీర్ణం పెరుగుతోందని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి వివరించారు. అమరావతిలో రెండు రోజుల పాటు జరుగుతున్న 5వ జిల్లా కలెక్టర్ల సమావేశంలో భాగంగా మొదటి రోజు బుధవారం జరిగిన సమావేశంలో వైఎస్ఆర్ కడప జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి హాజరై జిల్లాలో వ్యవసాయ, ఉద్యాన శాఖల అభివృద్ధిపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ శ్రీధర్ చెరుకూరి మాట్లాడుతూ ఇటీవల కాలంలో జిల్లాలోని రైతులు ఉద్యాన,వాణిజ్య పంటల పైన ఎక్కువ మొగ్గు చూపుతూ ఉత్పత్తి కూడా గణనీయంగా పెంచుతున్నారన్నారు. వాణిజ్య పంటలైన అరటి,చీనీ,నిమ్మ, దానిమ్మ, పండ్ల తోటలతో పాటు ఉల్లి, పసుపు, పూల తోటలను విస్తారంగా సాగు చేస్తున్నారన్నారు. జిల్లాలో పండించిన చామంతి పువ్వులను అధికంగా బెంగుళూరు తదితర ప్రాంతాలకు ఎగుమతి చేయడం వల్ల ఆశించిన మేర ఆదాయాన్ని జిల్లా రైతులుపొందుతున్నారన్నారు. వాణిజ్య పంటల విషయం లో ఇక్కడ రైతులు మార్కెటింగ్ పైన కొంత ప్రత్యేక దృష్టి సారించాల్సి ఉందని,ఏ సీజన్లో ఏయే పంటలకు ఎలాంటి డిమాండ్ ఉంటుందన్న విషయాన్ని దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. అందుకోసం స్థానిక, జాతీయ, అంతర్జాతీయ ట్రేడింగ్ పైన రైతులకు అవగాహన పెంపొందించే విధంగా చర్యలుచేపడుతున్నామన్నారు. భవిష్యత్తులో వైయస్సార్ కడప జిల్లా ఉద్యాన పంటలకు ప్రసిద్ధిగాంచేలా,ఉద్యాన హబ్గా జిల్లాను అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి వివరించారు.



# వ్యవసాయానికి ప్రత్యేకంగా సోలార్ విద్యుత్

19 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి సన్నాహాలు
వేగంగా త్రీ ఫేస్ అందించేందుకు ఏర్పాట్లు
వీలైనంత త్వరగా రైతులకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు
ఎస్సీ ఎస్టీల ఇళ్లపై త్వరలో సోలార్ ప్యానెల్లు
రాజంపేట ఈఈ ఎన్.రాజశేఖర్ రెడ్డి



రాజంపేట,డిసెంబర్ 17 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయానికి రైతుల కోసం ప్రత్యేకంగా సోలార్ విద్యుత్ సరఫరా చేసేందుకు ఏర్పాటు చేస్తోంది. గతంలో కొందరికే ఉన్న త్రీఫేస్ కరెంటు ప్రతి కనెక్షన్ కు ఇచ్చేందుకు ఏర్పాటు చేస్తున్నాం. రైతులు దరఖాస్తు చేసుకున్న తర్వాత వీలైనంత త్వరలోనే విద్యుత్ కనెక్షన్ ఇచ్చే ఏర్పాట్లు కూడా ముమ్మరంగా చేస్తున్నాం. ప్రతి విద్యుత్ వినియోగదారుడు తమ కనెక్షన్ కు ఆధార్ లింక్ చేసుకోవాలని ఏపీఎస్పీడీసీఎల్ రాజంపేట ఈ ఈ ఎన్.రాజశేఖర్ రెడ్డి అన్నారు. వార్తతో ఆయన ప్రత్యేకంగా మాట్లాడారు. కేంద్రప్రభుత్వం పీఎం కుసుం పథకం ద్వారా సోలార్ విద్యుత్ ను రైతులకు అందించే దిశగా ముమ్మరంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. అన్నమయ్య జిల్లాలో రాజంపేట ప్రాంతంలో సోలార్ ద్వారా విద్యుత్ అందించేందుకు అవకాశం ఉండడంతో ఇక్కడ ప్రయత్నాలు ముమ్మరంగా చేస్తున్నామన్నారు.ఇప్పటికే రాజంపేట డివిజన్ పరిధిలోని పుల్లంపేట మండలం పుత్తనవారిపల్లె వద్ద 20 ఎకరాలు ప్రభుత్వ భూమి సేకరించడం జరిగిందన్నారు. ఇక్కడ కాంట్రాక్టర్ సోలార్ ప్యానల్ ఏర్పాటు చేస్తారన్నారు. 25 సంవత్సరాల లీజుకు ప్రభుత్వం భూమి అందజేస్తుందన్నారు. ప్రవేట్ వ్యక్తులైనా అనువైన చోట భూమిని కేటాయిస్తే అందుకు అవసరమైన సొమ్ము ప్రభుత్వం అందజేస్తుందన్నారు.ఇగ్నార్ అనే కంపెనీ సోలార్ విద్యుత్ అందించేందుకు కాంటాక్ట్ దక్కించుకుందన్నారు. నందలూరు మండలంలో కూడా ప్రభుత్వ భూమిని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు 31,000 చెల్లిస్తారన్నారు. 19 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయాలన్నది ప్రభుత్వం లక్ష్యం నిర్దేశించింది అన్నారు. ఆర్ డి ఎస్ ఎస్ పథకంద్వారా అన్ని గ్రామాలకు త్రీఫేస్ కరెంటు ఇచ్చేందుకు ముమ్మరంగా డివిజన్లో పనులు జరుగుతున్నాయన్నారు. డివిజన్ లో రైతులకు వ్యవసాయ ఉచిత కనెక్షన్లు అందజేసేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రస్తుతం 200 మంది రైతులకు మాత్రమే కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. ఒక్కో మండలంలో రెండు నుంచి మూడు నెలల లోపల విద్యుత్ కనెక్షన్ ఇస్తున్నట్లు తెలిపారు. ఎస్సీ ఎస్టీ లబ్ధిదారులకు త్వరలోనే వారి ఇళ్లపై సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ మేరకు ఓ కంపెనీ టెండర్ కూడా దక్కించుకుందన్నారు. మూడు నెలల లోపల ఎస్సీ ఎస్టీ లకు అందరికీ ఇళ్ల పైన సోలార్ ప్యానల్స్ ఏర్పాటు చేస్తారని తెలిపారు. డివిజన్లో 4500 మందికి ఈ కనెక్షన్లు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇప్పటికే లబ్ధిదారులు అంగీకరించి లెటర్లు కూడా ఇచ్చారన్నారు. త్వరలోనే పనులు కూడా ప్రారంభం అవుతాయన్నారు. ప్రతి వినియోగదారుడు తమ విద్యుత్ కనెక్షన్ కు ఆధార్ లింక్ చేసుకోవాలని ఈఈ కోరారు.

# పుట్టిన గడ్డకు ద్రోహం చేస్తే పుట్టగతులుండవు



రాజంపేటలో ధర్నా చేస్తున్న జనసేన నేత శ్రీనివాస్ రాజు విద్యార్థులు



విద్యార్థుల ర్యాలీ, బైఠాయించిన వైసీపీ నేత రవికుమార్

రాజంపేట, డిసెంబర్17 ప్రభాతవార్త

పుట్టిన గడ్డకు ద్రోహం చేస్తే పుట్టగతులుండవనీ, ప్రతి ఒక్కరూ పిడికిలి బిగించి పోరాటం చేస్తేనే రాజంపేట జిల్లా కేంద్రం సాధ్యమవుతుందని జనసేన నియోజకవర్గనేత ఎల్లటూరి శ్రీనివాసరాజు పిలుపునిచ్చారు. ఎనిమిదో రోజు బుధవారం రాజంపేట పాతబస్టాండ్ లో జిల్లా సాధన సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలలో 8వ రోజు బుధవారం ఆయన పార్టీ నాయకులు, మహిళలతో కలిసి నిరాహార దీక్షలో కూర్చున్నారు. అంతకుముందు విద్యార్థులతో కలిసి ర్యాలీలో పాల్గొన్నారు. పాత బస్టాండ్ నాలుగు రోడ్ల కూడలిలో రాజంపేట జిల్లా కేంద్రం చేయాలని డిమాండ్ చేస్తూ బైఠాయించారు. జిల్లా కేంద్రాన్ని ప్రకటించాలని తమ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ దృష్టికి కూడా తీసుకువెళ్తామన్నారు. జనసేన మొక్కవోని దీక్షతో జిల్లా కేంద్రం కోసం ప్రయత్నం చేస్తుందన్నారు. సాయంత్రం వరకు నిరాహార దీక్ష చేసిన ఎల్లటూరి శ్రీనివాసరాజు కూటమినేతలకు తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుధాకర్, టి .లక్ష్మీనారాయణ ,పూల భాస్కర్, ప్రభాకర్ నాయుడు, డాక్టర్ నవీన్ ,టి సంజీవరావు, మోలా, సమ్మెట శివప్రసాద్ పాల్గొన్నారు.మరోవైపు రాజంపేట మున్సిపల్ వైస్ చైర్మన్ మర్రి రవికుమార్ ఆధ్వర్యంలో జరుగుతున్న నిరాహార దీక్షలు 12 రోజులకు చేరుకున్నాయి. కాకతీయ విద్యా సంస్థల విద్యార్థులు జిల్లా కేంద్రం కోసం నినాదాలు చేశారు. ర్యాలీ నిర్వహించారు. ఆర్ అండ్ బి బంగ్లా వద్ద విద్యార్థులు ,వైసీపీ నేతలు బైఠాయించి జిల్లా కేంద్రం ప్రకటించాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు.

# దివ్యాంగుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం : ఎమ్మెల్యే



దివ్యాంగులకు పరికరాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, సబ్కలెక్టర్

మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :

దివ్యాంగులు, వృద్ధులకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని ఎమ్మెల్యే షాజహాన్బాషా తెలిపారు. బుధవారం పట్టణంలోని జిల్లా పరిషత్ హైస్కూల్లో దివ్యాంగులకు, వయోవృద్ధులకు ఉచిత సహాయ జీవన పరికరాలు పంపిణీ చేశారు. జిల్లా సంక్షేమశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ క్రిష్ణకిషోర్ ఆధ్వర్యంలో పరికరాలు పంపిణి జరిగింది. ముఖ్య అతిదులుగా సబ్కలెక్టర్ చల్లా కళ్యాణి, ఎమ్మెల్యే షాజహాన్బాషాలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇన్నాళ్ళు జరిగిన శిబిరాల్లో 832మంది లబ్దిదారులను గుర్తించారు. వీరికి రూ.1.21కోట్లతో 2,292సహాయ పరికరాలను జిల్లా కలెక్టర్ ఆదేశాలతో పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా వయో వృద్ధులకు, దివ్యాంగులకు ఉచితంగా సహాయ పరికరాలు అందజేసి వారి జీవితాల్లో వెలుగు నింపుతోందన్నారు. సబ్కలెక్టర్ చల్లా కళ్యాణి మాట్లాడూ సమాజంలో సమానత్వం సమావేశత పెరుగుతుందన్నారు. దివ్యాంగులు, వృద్ధులకు సేవలు అందించడమే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు జరుగుతాయన్నరు. వెలుగుస్కూల్ సెక్రటరీ ఉదయ్మోహన్రెడ్డి మాట్లాడుతూ 28ఏళ్ళుగా వికలాంగులకు, వృద్ధులకు నిరంతర సేవలు అందిస్తూ ఎన్నో సహాయ పరికరాలను అందజేయడం జరిగిందన్నారు. అలిమ్కో, ఎస్జెఈ జిల్లా పరిపాలన సమన్వయంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు.

# పీలేరులో స్క్రబ్ టైంపస్ కలకలం

పీలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త:



పీలేరు మోడల్ కాలనీలో సందర్శిస్తున్న వైద్య బృందం

స్క్రబ్ టైంపస్ వ్యాధితో వృద్ధురాలు మృతి చెందిన వార్త పీలేరులో కలకలం రేపింది. పట్టణ శివారులోని మోడల్ కాలనీకి చెందిన బి. మంగమ్మ (65) వృద్ధురాలు స్క్రబ్ టైఫస్ కారణంగా మృతి చెందినట్లు బుధవారం నిర్ధారణ కావడం కలకలానికి కారణమైంది. ఆమె మృతి చెందిన విషయం తెలుసుకున్న జిల్లా వైద్య శాఖ అధికారి లక్ష్మీనరసయ్య, తిరుపతి శ్రీవేంకటేశ్వర వైద్య కళాశాల ర్యాపిడ్ రెస్పాన్స్ బృంద వైద్యులు స్థానిక మోడల్ కాలనీని సందర్శించారు. ఆ బృందం మంగమ్మ ఇంటిని పరిశీలించడమే కాకుండా ఆమె కుటుంబ సభ్యులతోనూ మాట్లాడారు. అంతేకాకుండా కాలనీలో ఫీవర్ సర్వే, వైద్య శిబిరం నిర్వహించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి మనిషి నుంచి మనిషికి సోకదని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కాలనీ వాసులకు అవగాహన కల్పించారు. 15 రోజుల క్రితం ఆమె తీవ్ర జ్వరంతో బాధపడుతూ, స్థానిక వైద్యుల నుంచి చికిత్స పొందినా జ్వరం తగ్గకపోవడంతో కుటుంబసభ్యులు ఆమెను గత శనివారం తిరుపతి రుయా ఆసుపత్రికి తీసుకు వెళ్లారు. జ్వరం ఎక్కువగా ఉండడంతో అక్కడి వైద్యులు ఆమెకు స్క్రబ్ టైపస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించడంతో ఆదివారం ఆమెకు ఆ వ్యాధి నిర్ధారణైంది. రుయాలోని ఆమె చికిత్స పొందుతూ సోమవారం ఉదయం ఆమె మృతి చెందింది. కుటుంబసభ్యులు ఆమెను ఆ రోజు సాయంత్రం తమ స్వగ్రామమైన ముప్పిరెడ్డిగారిపల్లి హరిజనవాడలో ఖననం చేశారు. ఈ విషయం తెలుసుకున్న జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ లక్ష్మీ నరసయ్య, తిరుపతి ఎస్వీ మెడికల్ కళాశాల ర్యాపిడ్ రెస్పాన్స్ టీం సభ్యులు డాక్టర్ కృష్ణ కిశోర్, డాక్టర్ ప్రసాద్ రెడ్డి, డాక్టర్ హేమచంద్ర, డాక్టర్ విజయ్ కుమార్ బృందం బుధవారం మోడల్ కాలనీ సందర్శిం చారు. మంగమ్మ ఇంటిని, ఇంటి పరిసరాలను కూడా పరిశీలించారు. ఆమె కుటుంబసభ్యులతో మాట్లాడి పీలేరులో ఆమెకు అందిన వైద్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ తీవ్ర జ్వరం లక్షణాలతో రుయా అనుపత్రిలో చేరిన ఆమెకు శనివారం రాత్రి స్క్రబ్ టైవస్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు నిర్వహించగా, ఆదివారం పాజిటివ్ లక్షణాలతో ఫలితాలు వచ్చాయన్నారు. ఆ విషయం ఆమెకు, ఆమె కుటుంబసభ్యులకు తెలియజేసి చికిత్స అందించామని, దురదృష్టవశాత్తు ఆమె సోమవారం మృతి చెందిందని చెప్పారు. ఆమె నివసించిన ప్రాంతంలోని ప్రజలు భయభ్రాంతులకు లోను కాకుండా ఉండాలంటూ వారికి అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. అదే సమయంలో మోడల్ కాలనీలో ఫీవర్ సర్వే నిర్వహించి అధిక జ్వరంతో బాధపడుతున్న వారికి స్క్రబ్ టైపస్ పరీక్షలు కూడా నిర్వహిస్తామన్నారు. ఆపరిశుభ్ర వాతావరణంలో పని చేయాల్సి వస్తే చేతులకు తొడుగులు వేసుకోవాలని వారు సూచించారు. పీలేరు మండలం తలపుల పీహెచ్సీ వైద్యాధికారులు డాక్టర్ శ్రీగిరిషా, డాక్టర్ చంద్రశేఖర్ నాయక్, తమ సిబ్బందితో మోడల్ కాలనీలో వైద్య శిబిరం నిర్వహించారు.

# జిల్లాలో ప్రజల భద్రతకు విజిబుల్ పోలీసింగ్

కడప క్రైం, డిసెంబరు 17, ప్రభాతవార్త:

జిల్లాలో ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణ కోసం జిల్లా ఎస్పీ షెల్కె నచికేత్ విశ్వనాథ్ ఆదేశాల మేరకు పోలీసులు విజిబుల్ పోలీసింగ్ కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా పోలీసులు ప్రజలకు మరింత చేరువవుతూ నేరాలను నియంత్రించడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం వంటి చర్యలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా అనుమానాస్పద వాహనాలను క్షుణంగా తనిఖీ చేస్తున్నారు. ముఖ్యంగా నిషేధిత వస్తువులు, గంజాయి వంటి వాటి అక్రమ రవాణాను అరికట్టేందుకు గట్టి చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు సైబర్ నేరాల భారిన పడకుండా ఉండేందుకు అవసరమైన జాగ్రత్తలపై అవగాహన కల్పిస్తున్నారు. తెలియని లింకులను క్లిక్ చేయవద్దని, వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ పంచుకోవద్దని సూచించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ద్వారా ప్రమాదాలను నివారించేందుకు కృషి చేస్తున్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని కారు డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని స్పష్టం చేస్తున్నారు. సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర చర్యలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. అలాగే ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే కూడా చర్యలు తప్పవని స్పష్టం చేశారు. విజిబుల్ పోలీసింగ్ ద్వారా పోలీసులు, ప్రజల మధ్య ఉంటూ వారికి రక్షణ కల్పిస్తున్నారు. ప్రజలు భద్రతకు సంబంధించిన ఏవైనా సమస్యలు ఎదుర్కొంటే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# డ్రోన్ కెమెరాలతో విధుల నిర్వహణ

- అత్యాధునిక డ్రోన్ కెమెరాలు వితరణ చేసిన ప్రతినిధులు
- కృతజ్ఞతలు తెలిపిన జిల్లా ఎస్పీ



కడప క్రైం, డిసెంబరు 17, ప్రభాతవార్త:

శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాలపై నిఘా, విపత్తు నిర్వహణ మంరియు ఇతర పోలీసింగ్ అవసరాల కోసం వేముల మండలంలోని యురేనియం కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (యూసీఐఎల్) తరుపున రూ.3లక్షల విలువైన రెండు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన డ్రోన్ కెమెరాలను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్కు కంపెనీ ప్రతినిధులు బుధవారం అందజేశారు. జిల్లా పోలీసు కార్యాలయంలో జనరల్ మేనేజర్ సుమన్ సర్కార్ అందజేశారు. అలాగే పులివెందుల డీఎస్పీ మురళికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ శాంతిభద్రతలను పరిరక్షించడంలో సాంకేతికత యొక్క పాత్ర కీలకమైందన్నారు. ప్రతి పోలీసు స్టేషన్ పరిధిలో చైన్స్నాచింగ్లు, ఈవ్టీజింగ్, రహదారి ప్రమాదాలు, దొంగతనాలు, రద్దీ ఏరియాలు, అసాంఘిక కార్యకలాపాలు జరిగే ప్రాంతాలు, ఇతర నేరాలు జరిగేందుకు అవకాశం ఉన్న పట్టణ, శివారు ప్రాంతాలను, తోటలు, బహిరంగ ప్రదేశాలను ముందుగా గుర్తించి ఆయా ప్రాంతాలపై డ్రోన్స్ పంపి నిఘా ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పులివెందుల డీఎస్పీ మురళీ, ఆర్కే వ్యాలీ సీఐ ఉలసయ్య, వేముల ఎస్ఐ ప్రవీణ్కుమార్, యూసీఐఎల్డీజీఎం కిశోర్ భగత్, సీఎస్ఆర్ ఇన్ఛార్జి నవీన్కుమార్రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ (పర్సనల్) తారక్ తదితరులు పాల్గొన్నారు.

# మోరాళ్లగుట్టలో మైన్స్ ఏర్పాటు చేయొద్దు

- గ్రామ భవిష్యత్తే ప్రమాదంలో పడుతుంది - ఏకగ్రీవంగా వ్యతిరేకించిన గ్రామస్తులు



గాలివీడు, డిసెంబర్ 17(ప్రభాతవార్త):

మండలంలోని నూలివీడు పంచాయతీ పరిధిలోని మోరాళ్లగుట్టలో మైనింగ్ ఏర్పాటు చేయవద్దని గ్రామ ప్రజలు స్పష్టంగా డిమాండ్ చేశారు. మోరాళ్లగుట్టలో మైనింగ్కు సంబంధించిన ప్రతిపాదనలపై బుధవారం ఆర్డీఓ, పొల్యూషన్ బోర్డ్ అధికారులు గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీఓ శ్రీనివాసులు మాట్లాడుతూ నూలివీడు పంచాయతీ పరిధిలోని మోరాళ్లగుట్టలో 23 ఎకరాలలో మైనింగ్ ఏర్పాటు చేసేందుకు మెసేజ్ గ్లోబల్ మైన్స్ అండ్ మినరల్స్ సంస్థ దరఖాస్తు చేసుకుందని, దీనిపై ఇప్పటికే ప్రాథమిక పరిశీలన జరిగిందని తెలిపారు. మైన్స్ ఏర్పాటు వల్ల గ్రామస్తులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అనే అంశంపై ప్రజల అభిప్రాయాలు కోరారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామంలో దాదాపు 500 వరకు ఆవులు, గేదెలు, గొర్రెలు ఉన్నాయని, వాటిని మేపుకోవడానికి మోరాళ్లగుట్ట ఒక్కటే ఆధారమని తెలిపారు. ఆ గుట్టను కూడా మైనింగ్కు కేటాయిస్తే మూగజీవాలను ఎక్కడ మేపుకోవాలని ప్రశ్నించారు. గ్రామ పరిధిలో ఇది తప్ప మరో ఖాళీ ప్రభుత్వ స్థలం లేదని వారు స్పష్టం చేశారు. అదే విధంగా మైన్స్ ఏర్పాటు చేస్తే బ్లాస్టింగ్ జరిగి శబ్ద కాలుష్యం పెరిగి సమీప గ్రామాల్లో ఇళ్లు దెబ్బతినే ప్రమాదం ఉందని కొంత మంది గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు. అంతేగాక గుట్టకు సమీపంలో మామిడి తోటలు, పంట భూములు ఉన్నాయని, మైనింగ్ వల్ల వెలువడే దుమ్ము, వ్యర్థాల కారణంగా వ్యవసాయం పూర్తిగా నాశనం అవుతుందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులంతా ఏకగ్రీవంగా మైన్స్ ఏర్పాటును వ్యతిరేకిస్తూ తమ అభిప్రాయాలను అధికారులకు తెలియజేశారు. అయితే బయట నుంచి వచ్చిన కొంత మంది ఎన్జీఓలు మాత్రం మైన్స్ ఏర్పాటు చేయాలని తమ అభిప్రాయాన్ని వెల్లడించారు. అనంతరం ఆర్డీఓ మాట్లాడుతూ ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన అన్ని అభిప్రాయాలను వీడియో రూపంలో రికార్డు చేసి ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపారు. ఎస్ఐ రామకృష్ణ పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో జిల్లా పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారి సుధ, తహసీల్దార్ భాగ్యలత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# డూప్లికేట్ నోట్ల కట్టతో మోసం చేసే ప్రయత్నం

- దొంగకు దేహశుద్ధి
- పోలీసులకు అప్పగించిన స్థానికులు

లక్కిరెడ్డిపల్లె; డిసెంబర్ 17, ప్రభాతవార్త

లక్కిరెడ్డిపల్లె స్టేట్ బ్యాంకులో నగదు డ్రా చేయడానికి వెళ్లిన ఆదినారాయణ అనే వ్యక్తి వద్ద నుండి వాయల్పాడు కు చెందిన ముగ్గురు వ్యక్తులు అక్కడే ముందు గా అనుకున్నట్లు పన్నాగం ప్రకారం మాటు వేసి ఆ వ్యక్తి వద్ద నుండి నగదు కాజేసే ప్రయత్నం చేసి పట్టుబడిన వాయల్పాడు కి చెందిన వ్యక్తికి దేహ శుద్ధి చేసిన సంఘటన అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం లో బుధవారం చేటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే లక్కిరెడ్డిపల్లి మండలం కుర్నూతల గ్రామానికి చెందిన ఆదినారాయణ అనే వ్యక్తి కొంత నగదును బ్యాంకులో విత్ డ్రా చేసుకోవడానికి లక్కిరెడ్డిపల్లి స్టేట్ బ్యాంక్ లోకి వెళ్ళాడు. అక్కడ పథకం ప్రకారం ముందే మాట వేసి ఉన్న వాయల్పాడు కి చెందిన ముగ్గురు వ్యక్తులు కాపు కాచుకుని ఉండగా అందులో ఒకరి వద్దకు వెళ్లిన ఆదినారాయణ తన వద్ద ఉన్న 50వేల రూపాయల కట్టను అతనికి ఇచ్చి ఎన్నిక చేయమని చెప్పే క్రమంలో ఆ ముగ్గురు దొంగల వద్ద ఉన్న డూప్లికేట్ నోట్ల కట్టను బయటికి తీసి ఒరిజినల్ కట్టను వారి వద్ద ఉంచుకొని ఎన్నిక చేయడం మొదలుపెట్టాడు. అందులో ఎన్నిక చేసే వ్యక్తి పెద్దాయన ఈ నోట్లు డూప్లికేట్ నోట్లు లాగా ఉన్నాయి అని మాట మార్చే ప్రయత్నం చేయగా పక్కన ఉన్న మరో ఇద్దరు దొంగలు కూడా ఇవి దొంగ నోట్లు అంటూ ఆ పెద్దాయనను బుకాయించే ప్రయత్నం చేశారు. ఆ పెద్దాయన తిరగబడుతూ నేను ఇప్పుడే బ్యాంకులో డ్రా చేశాను మీరు ఎవరు అంటూ గట్టిగా మాట్లాడే ప్రయత్నంలో చుట్టుపక్కల వారు ఆ ముగ్గురిని పట్టుకునే ప్రయత్నంలో ఇద్దరు దొంగలు అక్కడి నుంచి తప్పించుకుని పారిపోయారు. అందులో ఒక వ్యక్తిని పట్టుకొని దేహశుద్ధి చేసి ఎవరు మీరు అని అడగ్గా తమది వాయల్పాడు అని చెప్పుకొచ్చాడు. స్థానిక ఖాతాదారులు లక్కిరెడ్డిపల్లె పోలీస్ స్టేషన్కు ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో హుటాహుటిన ఏఎస్ఐ మస్తాన్ మరో ఇద్దరు పోలీసులు స్టేట్ బ్యాంక్ చేరుకుని పట్టుబడిన దొంగను పోలీస్ స్టేషన్కు తరలించినట్లు స్థానికులు తెలిపారు. బ్యాంకుల్లో ఇలా మోసం చేసే ప్రయత్నం చేసిన ఆ దొంగలకు గట్టి బుద్ధి చెప్పాలంటూ పలువురు స్థానికులు తెలిపారు.

## కదం తొక్కిన విద్యార్థుల్లోకం



ఓబుల్‌వారిపల్లి డిసెంబర్ 17, ప్రభాతవార్త

డిసెంబర్ 17రాజంపేట ను అన్నమయ్య జిల్లాగా ప్రకటించాలని బుధవారం మండల కేంద్రమైన ఓబులవారిపల్లి లో రిషి పాఠశాల విద్యార్థులు బహిరంగ ర్యాలీ నిర్వహించి అన్నమయ్య జిల్లా రాజంపేటగా ప్రకటించాలని నినాదాలు చేశారు ఈ ర్యాలీకి ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ మరియు జనసేన నాయకులు తాతంశెట్టి నాగేంద్ర కూటమి నాయకులు మద్దతు పలికారు అనంతరం తాసిల్దార్ కార్యాలయం ఎదుట నినాదాలు చేస్తూ తాసిల్దారు యామినికి వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ స్వాతంత్ర సమరయోధులు మరియు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వేషా ధరణలో పాల్గొని విద్యార్థులు అలరించారు ఈ కార్యక్రమంలో పలువురు కోటమి నాయకులు విద్యార్థులు కరస్పాండెంట్లు యువరాజ్ సత్య కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విశ్రాంత ఉద్యోగుల సేవలను ప్రజలు గుర్తించాలి

బద్వేలు అర్బన్, డిసెంబర్ 17 , ప్రభాతవార్త




విశ్రాంత ఉద్యోగులు ప్రజలకు అందించిన సేవలను గుర్తించి వారిని ప్రజలు గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉందని రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ బద్వేలు శాఖ అధ్యక్షులు శీలం గంగన్న అన్నారు. బుధవారం అసోసియేషన్ కార్యాలయంలో పెన్షనర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం వారి జీవితకాలము పనిచేసి వారి సమస్యల కోసం పోరాడిన విశ్రాంత ఉద్యోగులను అటు ప్రభుత్వం ఇటు ప్రజలు గౌరవించి తీరాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలన్నారు. పెన్షనర్స్ సమస్యల కోసం పోరాట0 చేసిన డి ఎస్ నకరాను ప్రతి విశ్రాంత ఉద్యోగి గౌరవించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నా, విశ్రాంత ఉద్యోగుల మద్దతు పొందాలన్నారు. అంతకుముందు డిఎస్ నకరా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు జి వెంకట లక్షుమ్మ ,జనరల్ సెక్రెటరీ ఎమ్మెస్ సత్తిబాబు, ట్రెజరర్ గురుమూర్తి, కార్యదర్శి కుమారి, జాన్ మరియు ఇతర సభ్యులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు ఎంపిక

పీలేరు, డిసెంబర్ 17 ప్రభాతవార్త:



కుప్పం ఇంజనీరింగ్ కళాశాల క్రీడా మైదానంలో మంగళవారం జేఎన్‌టీయూఏ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటర్ యూనివర్సిటీ షటిల్ బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు) సెలక్షన్స్ ఘనంగా ముగిశాయి. ఈ పోటీలకు జేఎన్‌టీయూఏ పరిధిలోని సుమారు 50 ఇంజనీరింగ్ కళాశాలల నుంచి దాదాపు 200 మంది పురుష, మహిళా క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ సెలక్షన్స్‌లో తిరుపతి, కేఎంఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విద్యార్థిని, పీలేరు కు చెందిన టి. హోత్రి శ్రీ అద్భుతమైన ఆటతీరుతో మొదటి ప్రాధాన్యతలో సౌత్ జోన్ పోటీలకు ఎంపికయ్యారు. షటిల్ బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయిలో ఇప్పటికే పలు పోటీల్లో పాల్గొని విజయాలు సాధించిన అనుభవం ఆమెకు ఈ ఎంపికలో కీలకంగా నిలిచింది. ఈ సందర్భంగా తిరుపతి, కేఎంఎం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ డైరెక్టర్ అరుణ్ కుమార్, ప్రిన్సిపాల్, సంబంధిత విభాగాధిపతులు హోత్రి శ్రీని ఘనంగా అభినందించారు. అలాగే ఆమెకు నిరంతరం ప్రోత్సాహం అందిస్తున్న తల్లిదండ్రులు లావణ్య - టి. ప్రభాకర్ రెడ్డి దంపతులను కూడా ప్రత్యేకంగా సన్మానించారు. హోత్రి శ్రీ తండ్రి టి. ప్రభాకర్ రెడ్డి జాతీయస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడిగా ఉన్న నేపథ్యం ఆమెకు స్ఫూర్తిగా నిలిచిందని వారు తెలిపారు. క్రీడల ద్వారా విద్యార్థులు సమగ్రంగా ఎదగడమే కాకుండా సంస్థకు, విశ్వవిద్యాలయానికి మంచి పేరు తీసుకురాగలరని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి

పీలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త:

తమ ప్రాంతాల్లో ఉన్న కార్యకర్తలు ప్రజలు అభిమానుల సమస్యలు పరిష్కరించాలని పీలేరు పట్టణ అధ్యక్షులు దలవాయి సురేష్ కుమార్ రెడ్డి, (కంచి) సూరి ముదుపులు వేముల గ్రామ ఇన్చార్జ్ పల్లవోలు హేమచంద్ర రెడ్డి, పీలేరు నియోజకవర్గ శాసనసభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి దృష్టికి బుధవారం తీసుకువెళ్లి విన్నవించారు. ఆయన పలు సమస్యలపై సానుకూలంగా స్పందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వలాభం, సొంత ప్రయోజనాల కోసం ఏనాడు రాజకీయాలు చేయలేదని ప్రజల, కార్యకర్తల, అభిమానుల సమస్యల కోసం తమ కుటుంబం కట్టుబడి ఉందని, ప్రతినిత్యం పీలేరు నియోజకవర్గ అభివృద్ధి, నమ్ముకున్న వారికి న్యాయం చేయడం కోసం అందరికీ అందుబాటులో ఉంటానని, ప్రతి సమస్యకు పరిష్కారం మార్గం చూపిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పీలేరు ఆర్టీసీ డిపో ఎంప్లాయిస్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కొత్తపల్లి శ్రీనాథ్ రెడ్డి, పీలేరు మండల ప్రధాన కార్యదర్శి పసుపులేటి లక్ష్మీకర, టిడిపి సీనియర్ నాయకులు జయచంద్రా రెడ్డి, (షామియాన జయన్న) ఈయన మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోళ్ళ కిషోర్ నాయుడు యువ నాయకులు కోటపల్లి గుర్రం నరేష్ కుమార్ రెడ్డి, కటారి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

## కేఎల్ఎం విద్యార్థినుల విశేష ప్రతిభ

కడప, డిసెంబర్ 17, ప్రభాతవార్త



నగరంలోని ప్రముఖ విద్యా సంస్థలైన కె ఎస్ ఆర్ ఎమ్ కాలేజీలో విడుదలైన NPTEL పరీక్షా ఫలితాల్లోకే ఎల్ఎం విద్యార్థినులు మంచి ప్రతిభ కనబర్చిఅత్యుత్తమ స్థాయి ఫలితాలు సాధించారు. CSE మూడో సంవత్సరం చదువుతున్న కే. మేరీ అనూష 81 శాతం ఏం.మమత. 81 శాతం ఎస్.సాజిద. 85 శాతం ఎస్.ముస్కాన్ ఆలియా 83 శాతం ఆర్. ప్రత్యూష 83 శాతం ఉత్తీర్ణసాధించారు. కరెస్పాండెంట్ రాజేశ్వరి, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కే.చంద్ర ఓబుల్ రెడ్డి, ప్రిన్సిపాల్ డా.ఎం వి.రత్నమ్మ, అన్ని శాఖల విభాధిపతులు అభినందించారు.

# కడప - రాయచోటి ఘాట్ రోడ్ పై సొరంగం సర్వే, నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలి

రాజంపేట, డిసెంబర్17 ప్రభాతవార్త

కడపరాయచోటి హైవేలో ప్రస్తుతం ఉన్న ఘాట్ రోడ్డు ఎక్కువ మలుపులతో ప్రమాదాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా రాత్రివేళ ఎక్కువగా జరుగుతున్నాయని తక్షణం పరిశీలనలో ఉన్న సొరంగ మార్గం నిర్మాణం వెంటనే చేపట్టాలని వైసీపీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాధ రెడ్డిడిమాండ్ చేశారు. పార్లమెంటులో బుధవారం ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ ఆయన మాట్లాడుతూ ఘాట్రోడ్డు చాలా పొడవుగాను ఎక్కువ మలుపులతోనూ ఉండడంవలన చాలా ప్రమాదలు జరుగుతున్నాయి, ముఖ్యంగా రాత్రి సమయాల్లో చాలా ప్రమాదాలు జరిగి ఏటా అధికంగా ప్రాణనష్టానికి కారణమవుతుందన్నారు. ఈ ప్రమాదకరమైన ఘాట్ రోడ్డు ప్రయాణానికి ఎక్కువ సమయం , ఇబ్బందులతో కూడిన ప్రయాణం ప్రజలకు భారం కాకుండా సొరంగ మార్గం అన్ని విధాలుగా ముఖ్యమైనదనదన్నారు. ఈ ప్రమాదకరమైన ఘాట్ రోడ్డును దాటడానికి ఒక సొరంగం నిర్మించాలనే డిమాండ్ చాలా కాలంగా పెండింగ్‌లో ఉందన్నారు. ఒక సొరంగం ప్రయాణ దూరం,సమయాన్ని గణనీయంగా తగ్గిస్తుందని, రహదారి భద్రతను మెరుగుపరుస్తుందని వివరించారు. రవాణా, అత్యవసర వాహనాలు సహా వేలాది మంది రోజువారీ ప్రయాణికులకు కడప , రాయచోటి ప్రజలకు మాత్రమే కాకుండా, రాయలసీమ ప్రాంతం , కర్ణాటక, తమిళనాడు చుట్టుపక్కల సరిహద్దు ప్రాంతాలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చాలా ఉపయోగకరంగా ఉంటుందని పేర్కొన్నారు.ప్రతిపాదిత సొరంగం కోసం వివరణాత్మక సర్వేను వెంటనే చేపట్టండని ఎంపి కోరారు. అనంతరం ఎంపి మేడా రఘునాథ్ రెడ్డి కేంద్ర ఉపపరితలరవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని స్వయంగా కలిసి ఈ విషయమై చర్చించడం జరిగిందన్నారు. మంత్రి వెంటనే సంబధిత అధికారులతో మాట్లాడడం జరిగిందన్నారు. మంత్రి సానుకూలంగా స్పందించి నందుకు ఎంపీ మేడా రఘునాథరెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.



## ఆదిత్య కళాశాలలో డిజైన్ థింకింగ్‌పై వర్క్‌షాపు

మదనపల్లె, డిసెంబర్ 17 ప్రభాతవార్త :




పట్టణ సమీపంలోని పుంగనూరు రోడ్డులో ఉన్న ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో బుధవారం డిజైన్ థింకింగ్, క్రిటికల్ థింకింగ్, ఇన్నోవేషన్ డిజైన్ అనే అంశంపై వర్క్‌షాపు నిర్వహించారు. సిఎస్ఈ విభాగం, ఇన్‌స్టిట్యూషన్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో ఈ వర్క్‌షాపును నిర్వహించారు. సమకాలిన పరిశ్రమ, సామాజిక అవసరాలకు అనుగుణంగా ఇంజనీరింగ్ విద్యార్థుల్లో వినూత్న మనస్తత్వం, విశ్లేషాత్మక సామర్థ్యాలు, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందిచడమే వర్క్‌షాపు లక్ష్యమని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి తెలిపారు. ఇంజనీరింగ్ విద్యార్థులకు ఉపాధి పెంచడంలో డిజైన్ ఆలోచన, విమర్శనాత్మక ఆలోచన పెరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఆర్.రామ్మోహన్‌రెడ్డి, అధ్యక్షులు ఎం.నాగమల్లారెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాముడు, హెచ్ఓడి లక్ష్మయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## జావా బ్యాక్‌ఎండ్ డెవలపర్ శిక్షణకు శ్రీకారం

కడప, డిసెంబర్ 17, ప్రభాతవార్త



కేఎస్ఆర్ఎం కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ (ఆటానమస్)లో అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు కోసం ప్రతిష్ఠాత్మక CSR శిక్షణ కార్యక్రమం ప్రారంభమైంది. జావా బ్యాక్‌ఎండ్ డెవలపర్" అంశంపై నిర్వహిస్తున్న ఈ ప్రత్యేక శిక్షణను కాగ్నిజెంట్ ఫౌండేషన్ ఇండియా మరియు ఐసీటీ అకాడమీ, చెన్నై సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి. ఈ శిక్షణ కార్యక్రమం డిసెంబర్ 17, 2025 నుండి జనవరి 09, 2026 వరకు కొనసాగనుంది. ఐసీటీ అకాడెమీ రాయలసీమ జోన్ రీజినల్ మేనేజర్ నాగేశ్వరయ్య మాట్లాడుతూ పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా రూపకల్పన చేసిన ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఆధునిక జావా ప్రోగ్రామింగ్, బ్యాక్‌ఎండ్ అప్లికేషన్ డెవలప్‌మెంట్, డేటాబేస్ ఇంటిగ్రేషన్, రియల్ టైమ్ ప్రాజెక్ట్ అవగాహన వంటి కీలక నైపుణ్యాలు అందించనున్నారు. ఈ కార్యక్రమంలో సీఎస్ఇహెచ్ఓడి డాక్టర్ లోకేశ్వర్ రెడ్డి, ఐక్యూ ఏసీడీన్ డాక్టర్ విజయ కిషోర్, కాలేజ్ ఐసీటీ కోఆర్డినేటర్ పి సురేష్ ప్రవీణ్, ప్రోగ్రాం స్పోక్ బీ. శ్వేత, మెంటార్స్ మనోరమ, లావణ్య విద్యార్థులు పాల్గొన్నారు.

## పేదల కడుపునింపుతున్న అన్నా క్యాంటిన్

బద్వేలు అర్బన్, డిసెంబర్ 17 (ప్రభాతవార్త):



కూటమి ప్రభుత్వంలో అన్నా క్యాంటిన్ ద్వారా 5 రూపాయలతోనే కడుపు నిండుగా రుచికరమైన భోజనం అందించడం అభినందనీయమని కూటమి నాయకులు లకిడి విజయభాస్కర్, దద్దం నాగార్జునలు అన్నారు. బుధవారం మధ్యాహ్నం అన్నా క్యాంటిన్‌లో భోజనం చేస్తున్న పలువురిని భోజన సదుపాయాల గురించి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అనతి కాలంలోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టడంతోపాటు పేదలకు రూ.5లకే రుచికరమైన భోజనం ఏర్పాటుచేసి ప్రజల ఆదరాభిమానాలు చూరగొంటున్నదన్నారు. బద్వేలు టీడీపీ ఇన్‌చార్జి రితేష్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మల ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రజలకు ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా వారు కృషిచేయడం జరిగిందన్నారు. ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు తద్వారా ప్రజల సమస్యలు పరిష్కరిస్తూ ప్రజల మన్ననలు పొందుతన్నారన్నారు. అనంతరం అన్నాకేంటిన్‌లో భోజన తీరుతో పాటు పరిశుభ్రతను పరిశీలించి హర్షం వ్యక్తం చేశారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి



బద్వేలు అర్బన్ , డిసెంబర్17 (ప్రభాతవార్త):

క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో దోహదపడతాయని బద్వేలు వెటరన్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు గానుగపెంట రమేష్‌బాబు అన్నారు. బద్వేలు వెటరన్ క్రికెట్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశాన్ని పలువురు క్రీడాకారులతో కలిసి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముక వ్యాపార వేత్తలు, డాక్టర్లు, అడ్వకేట్లు, ఆడిటర్స్,ప్రభుత్వ ఉపాధ్యాయులు, రవాణాశాఖ, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్స్, ఉపాధిహామి పలు శాఖలలో పనిచేసే వారితో కలిసి నిర్వహించిన సమావేశం విజయవంతమైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి వారి విధి నిర్వాహణ వ్యాపార రంగంలో ఉంటూ విశ్రాంతి అనే మాట మరిచారని, అలాంటి వారికి ఈ క్రీడలు అనేవి వారి మానసిక ఉల్లాసానికి, శారీరక వ్యాయామానికి ఎంతగానో దోహదపడతాయన్నారు. బద్వేలు పట్టణంలోని బద్వేలు వెటరన్స్‌క్రికెట్ అసోసియేషన్ రాబోయే కాలంలో బద్వేలు లోని క్రీడాకారులు ప్రోత్సహిస్తూ ముందుకు రావాలన్నారు. నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకుని 5వ సంవత్సరంలో అడుగుపెడుతున్న వారందరితో కలిసి ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసుకుని కలవడం ఎంతో సంతోషకరమన్నారు. రాబోయే రోజులలో జిల్లా, రాష్ట్రస్థాయిలో కూడా బద్వేలు వెటరన్స్ క్రికెట్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని మంచి గుర్తింపు తీసుకు వచ్చేందుకు కృషి ఎంతో అవసరమన్నారు.ఈ కార్యక్రమంలో పెద్ది సుధాకర్, బాసికాల నారాయణ, సింగసాని శివకుమార్, ఆకుల వెంకటరమణ, మువ్వారామన్, అల్లూరు శ్రీనివాసులు పలువురు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## ఇంధనం పొదుపు భావితరాలకు వెలుగు

పీలేరు డిసెంబర్ 17 ప్రభాతవార్త:

ఇంధనం పొదుపు చేద్దాం భావితరాలకు వెలుగునిద్దాం అన్న నినాదంతో జాతీయ ఇంధన పొదుపు వారోత్సవాల సందర్భంగా అన్నమయ్య జిల్లా పీలేరు పట్టణంలోని ఏపీఎస్పీడీసీఎల్ కార్యాలయం నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు కార్యాలయ సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఈఈ ఎలక్ట్రికల్ ఇంజనీర్ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారులు ప్రజలు ఇంధనాన్ని పొదుపు చేయడం విద్యుత్ ఆదా చేయడం కార్బన్ ఫుట్ ప్రింట్ తగ్గించడం, ప్రత్యామ్నాయ ఇంధనం అవసరాన్ని చెబుతూ అవగాహన కల్పించారు. ఒక యూనిట్ విద్యుత్ పొదుపు అనేది రెండు యూనిట్ల ఉత్పత్తితో సమానమని ప్రతి ఒక్కరు ఇంధన పొదుపును భవితరాల భవిష్యత్తు కోసం మన అందరి బాధ్యతగా భావించాలని ఆయన కోరారు. సాంప్రదాయేతర వనరులు పెరుగుతున్న జనాభా అవసరాలకు ఇంధనాలు సరిపోవని ప్రత్యామ్నాయ పునరుత్పాదక ఇంధన వనరులు అవశ్యకతను కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని అన్నారు. ముఖ్యంగా భావితరాల కోసం ఇంధనం పొదుపును ఒక సామాజిక బాధ్యతగా భావించాలని ఆయన సూచించారు. భావితరాల భవిష్యత్తు కోసం ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని, ఇంధనం పొదుపు గురించి అందరికి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఇంజనీర్లు జి అమీర్ భాష ఎం శివయ్య అసిస్టెంట్ ఇంజనీర్లు డి ఖాదర్ ఇలాహి, రామమ్మూర్తి బి గురుశంకర్ మరియు విద్యుత్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఈ ఈ చంద్రశేఖర్ రెడ్డి

# ఘనంగా పెన్షనర్స్‌డే వేడుకలు



నరసింహారెడ్డిని సత్కరిస్తున్న దృశ్యం



ఎద్దుల రామసుబ్బారెడ్డి సత్కరించిన కమిటి సభ్యులు

బద్వేలు అర్బన్ , డిసెంబర్17 (ప్రభాతవార్త):

జాతీయ పెన్షనర్స్‌డే పురస్కరించుకుని బుధవారం బద్వేలు పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జాతీయ పెన్షనర్స్‌డే వేడుకలను నిర్వహించారు. ముందుగా పెన్షనర్స్ ఆద్యులు డిఎస్ నకారా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం జ్యోతిప్రజ్వలన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ వెంకట నరసింహారెడ్డి, పెన్షనర్ సంఘం అధ్యక్షులు రామసుబ్బారెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రవీంద్రనాథ్, ఎన్‌జీవో సంఘం అధ్యక్షులు తక్కోలు నరసింహారెడ్డి, స్టేట్‌బ్యాంక్ చీఫ్ మేనేజర్ అన్నం రామమూర్తి, ఎస్టీవో కోటకాడి సురేష్‌బాబు, ఏపీజీబీ హెచ్ఓ మేనేజర్ సీఎస్ రామమోహన్, రిటైర్డ్ ఎంఈఓ రామాయణపు సుబ్బరామయ్య, పెన్షనర్స్ సంఘ సెక్రటరీకత్తి బ్రహ్మయ్య, కోశాధికారా గంగన్నలతో పాటు పలువురు చేతులమీదుగా నిర్వహించి అనంతరం ప్రార్థనతో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇటీవల మృతిచెందిన పలువురు పెన్షనర్స్ సంఘ సభ్యుల పవిత్ర ఆత్మకు శాంతికలగాలని ఐదు నిమిషాల పాటు మౌనం పాటించి నివాళులర్పించారు. అలాగే పెన్షనర్స్‌డే పురస్కరించుకుని రిటైర్డ్ ఉద్యోగులు తంబన సుబ్బరాయుడు, ఊరిబిండి నారాయణరెడ్డి, చవ్వా పెద్ద సుబ్బారెడ్డి, షేక్ మహబూబ్‌బాష, దిరసవంచ రఘురామయ్య, నాగిపోగు బాలస్వామి, శాకం రామయ్య, కారుమంచి జమాలుద్దిన్, హనుమంతు నారాయణమ్మ, న్యూమర్స్ హనుమావతమ్మ, ఎస్. సత్యావతమ్మలను శాలువా, పూలమాలతో సత్కరించి మెమెంటోను అందించారు. ఈ కార్యక్రమంలో అతిథులు మాట్లాడుతూ పలు ప్రభుత్వ శాఖలలో 30 సంవత్సరాలు పైబడి ప్రజలకు సేవలందించి పదవి విరమణ పొందిన వారికి వారి సేవలకు గుర్తింపుగా పెన్షన్ ప్రభుత్వం బాధ్యతగా అందజేయడం సంతోషకరమన్నారు. 1982 వ సంవత్సరంలో పెన్షన్ వచ్చేందుకు డిఎస్.నకారాసుప్రింకోర్టులో పోరాడి న్యాయమూర్తుల చంద్ర చూడు ఆద్వర్యంలో పెన్షన్ పొందేందుకు కృషిచేయడం ప్రతి ఒక్క పెన్షన్‌దారులు వారికి రుణపడి ఉంటారన్నారు. అప్పటినుంచి పెన్షన్ అనేది ఒక హక్కుగా భావించడం జరిగిందన్నారు. డిసెంబర్ 17 పెన్షనర్స్‌లపై సుప్రింకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పు నేపథ్యంలో పెన్షనర్స్‌డే జరుపుకోవడం జరిగిందన్నారు. 1979లో కేంద్రం అమలు చేసి న ఉదారవాద పెన్షన్ విధానం సాపేక్షంగా ఉందని, అయితే 1979 తర్వాత పదవివిరమణ చేసిన వారికే పరిమితం చేయడంతో డి ఎస్ నకారా కోర్టును ఆశ్రయించి భారత పెన్షన్ వ్యవస్థ చరిత్రి బ్రిటీషు ఇండియా వలసరాజ్యాల కాలం నాటిదని, 1881లో రాయల్ కమిషన్ ఆన్ సివిల్ ఎంప్లాయిస్ మొదటి ప్రభుత్వ ఉద్యోగులకు పెన్షన్ అందించిందని, 1919 మరియు 1935 నాటి భారత ప్రభుత్వాలు మరిన్ని నిబంధనలు రూపొందించి ఈ పథకాలు ఏకీకృతం చేసి మొత్తం ప్రభుత్వరంగంలో పనిచేసే జనాభాకు పెన్షన్ పొందే విధానం తెచ్చారన్నారు. సెంట్రల్ సివిల్ సర్వీసెస్ (పెన్షన్) నియమాల 1972 ను రాజ్యాంగంలోని ఆర్టికల్స్ 148(5) మరియు 309 కింద వివరణాత్మక చర్చ తర్వాత పార్లమెంటు దీనిని ఆమోదించిందన్నారు. 33 సంవత్సరాలు ఉన్న ప్రభుత్వ ఉద్యోగి గత 36 నెలలు సగటు జీతంలో 50 శాతం పొందన్నారు. తర్వాత వివిధ అంశాలను పరిగణనలోకి తీసుకుని పెన్షనర్స్ చట్టాన్ని 1972లో సవరించారన్నారు. పదవి విరమణ తేది ఆదారంగా ప్రయోజనాలను తిరస్కరించడం, పూర్తి అన్యాయం, సమానత్వాన్ని తిరస్కరించడం వివక్షత తదితర అంశాలపై 1982లో సుప్రింకోర్టు తీర్పు ఇచ్చిందన్నారు. కావున ప్రభుత్వ శాఖలలో పనిచేసే ఉద్యోగులకు ఇచ్చేది పెన్షన్ వారి కష్టానికి ప్రతిఫలమన్నారు. విశ్రాంత ఉద్యోగులందరూ శేష జీవితంలో ఆనందంగ గడపాలని వారు ఆకాంక్షించారు. ప్రతి ఉద్యోగి పదవి విరమణ అనంతరం విశ్రాంతి ఉద్యోగిగా ప్రశాంతంగా కుటుంబంతో ఆనందంగా జీవించాలన్నారు. అనంతరం ఎస్‌బీఐ చీఫ్ మేనేజర్ రామమూర్తి ఎస్‌బీఐ బ్యాంక్‌కు వచ్చే పెన్షనర్లకు ప్రత్యేక కౌంటర్‌లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. పన్షనర్స్‌కు ఎప్పుడు ఏ అవసరం వచ్చినా తమ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. అనంతరం సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులును ఘనంగా సత్కరించి వారికి మెమెంటోను అందించారు.

ఈ కార్యక్రమంలో అసోసియేట్ అధ్యక్షులు గంజికుంట పుల్లయ్య, గౌరవ సలహాదారు గడిపుల్లంరాజు, ఉపాధ్యక్షులు ఆనందరావు, పిచ్చయ్య, శ్రీరాములు, రాఘవరెడ్డి, చెంద్రాయుడు, లక్ష్మినరసయ్య, తిమ్మయ్య, వెంకటేశ్వర్లు సి.వి.ప్రసాద్, ఎస్ఎస్.రాణి, సుందర్‌రాణి, హేమలత, బిజివేముల సరస్వతి, బాల ఓబులయ్య, వాకా రామయ్య, జమాలుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

### కుటుంబసభ్యులతో తెగదెంపులకు

# భర్తపై ఒత్తిడి క్రూరత్వమే

(ఢిల్లీ హైకోర్టు తీర్పు)

బద్వేలు లీగల్, డిశంబరు 17, ప్రభాతవార్త:

రక్త సంబంధీకులతో పూర్తిగా తెగదెంపులు చేసుకోవాలని భర్తపై భార్య ఒత్తిడి తీసుకురావడం క్రూరత్వంగానే పరిగణించాలని ఢిల్లీ హైకోర్టు ధర్మాసనం పేర్కొనింది. ఇది ప్రేమ, గౌరవం, సహనంతో ఉండాల్సిన వివాహ సంబంధాన్ని క్షీణతకు గురిచేస్తుందని ధర్మాసనం అభిప్రాయపడుతూ స్పర్థలతో ఎడబాటుకు గురైన ఆ దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేస్తూ కుటుంబ న్యాయస్థానం ఇచ్చిన తీర్పును జస్టిస్ అనిల్ క్షేత్రపాల్, జస్టిస్ హరీష్ వైద్యనాథన్ శంకర్ ధర్మాసనం సమర్థించింది. జీవిత భాగస్వామిని బహిరంగంగా అతను పనిచేసే కార్యాలయములోనూ, సహోద్యోగుల ముందు పదేపదే అవమానించడం దూషించడం అనగా పబ్లిక్ బ్రీతింగ్ చేయడం వంటి చర్య అతని వ్యక్తిగత ప్రతిష్టకు తీవ్ర నష్టం కల్గించడమే కాకుండా అతనిని మానసికంగా హింసించడంగానే పరిగణించాలని ధర్మాసనం పేర్కొంటూ భర్త తనతో కలిసి విడిగా కాపురం పెట్టాలని భార్య కోరుకోవడంలో తప్పు లేదు కానీ భర్త తన రక్త సంబంధీకుల నుండి బంధాన్ని పూర్తిగా వీడి రావాలని ఒత్తిడి చేయడం హింసించడమే అవుతుందని గతంలో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును హైకోర్టు ధర్మాసనం ఉటంకిస్తూ కుటుంబ కోర్టు విడాకులు మంజూరు చేయడాన్ని సవాలు చేస్తూ ఓ మహిళ దాఖలు చేసిన పిటీషన్‌ను ధర్మాసనం త్రోసిపుచ్చుతూ కుటుంబసభ్యులతో లేదా రక్త సంబంధీకులతో తెగదెంపులు చేసుకోవాలని భార్య భర్తపై ఒత్తిడి చేయడాన్ని క్రూరత్వ చర్యగానే పరిగణించాలని ధర్మాసనం తీర్పును తే. 17-10-2025దీన వెలువరించింది. (ననన ఎదిరి నననన ఎంఎటి ఎపిపి (ఎఫ్‌సి) 2/2024 అండ్ సియం ఎపిపిఎల్ 360/2024, ఢిల్లీ హైకోర్టు )

## పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాలు



పులివెందుల డిసెంబర్ 17 ప్రభాత వార్త :

సాసా గ్రీన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఉపాధి అవకాశాలు సృష్టించాలనే లక్ష్యంతో రూపొందించబడింది అని లయోలా కళాశాల ప్రిన్సిపాల్ జోజిరెడ్డి అన్నారు. బుధవారం పులివెందుల లోని లయోలా డిగ్రీ కళాశాల నందు సాసా గ్రీన్ ఎంట్రప్రెన్యూర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా కలశాల విద్యార్థులు 26 ఫుడ్ స్టాళ్ల ,8 ఫన్ గేమ్ స్టాళ్ళు,6 హ్యాండ్ క్రాఫ్ట్ స్టాళ్ల తో పాటు నిర్వహించిన ప్లాష్ మాబ్ ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జోజిరెడ్డి మాట్లాడుతూ సాసా గ్రీన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా యువతను మరియు మహిళలను పర్యావరణానికి అనుకూలమైన వ్యాపారాల వైపు ప్రోత్సహించడం అనీ అన్నారు. ముఖ్యంగా పర్యావరణాన్ని కాపాడే వ్యాపార ఆలోచనలను ప్రోత్సహించడం, నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడం, గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాల్లో గ్రీన్ వ్యాపారాలను అభివృద్ధి చేయడం స్థిరమైన అభివృద్ధి పై అవగాహన పెంచడమే లక్ష్యం అన్నారు.గ్రీన్ వ్యాపారాలపై శిక్షణ ఇవ్వడం,వ్యాపార ప్రణాళిక తయారీలో మార్గదర్శకాలు ఇవ్వడం అవసరమైన సాంకేతిక పరిజ్ఞానం కల్పించడం, మార్కెటింగ్ మరియు ఆర్థిక నిర్వహణపై అవగాహన ,కొన్ని సందర్భాల్లో ఆర్థిక సహాయం లేదా రుణాలపై సమాచారం అందించడం జరుగుతుంది అన్నారు. స్థిరమైన అభివృద్ధిపై అవగాహన పెంచడం. సాసా గ్రీన్ ఎంట్రప్రెన్యూర్ ద్వారా సేంద్రియ (ఆర్గానిక్) వ్యవసాయం, వ్యర్థాలను పునర్వినియోగించడం, సోలార్ ఉత్పత్తులు, పర్యావరణానికి హాని చేయని ఉత్పత్తుల తయారీ వంటివి చేయవచ్చు అన్నారు. స్టాళ్ళ ఏర్పాటు చేసిన విద్యార్థులను అభి నందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ చి. వన్న, సాసా కోఆర్డినేటర్ హిమాజ, అధ్యాపకులు విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మండల స్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన

తొండూరు డిసెంబర్17 ప్రభాతవార్త :



మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం మండల స్థాయి సైన్స్ ఫెయిర్ కార్యక్రమాన్ని తొండూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి మరియు మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ఆరు ఉన్నత పాఠశాలల నుంచి విద్యార్థులు 9 థీమ్ ల విభాగంలో 30 ప్రాజెక్టులను స్టాల్స్‌గా ఏర్పాటు చేశారు. తొండూరు జూనియర్ కళాశాల అధ్యాపకులు ప్రవీణ్,వెంకట సుబ్బయ్యలు జడ్జిలుగా వ్యవహరించారు. వ్యవసాయం థీమ్‌లో తొండూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఏడో తరగతి విద్యార్థులు రవికృష్ణ మరియు భార్గవ్ ల డ్రిప్ సిస్టం ప్రాజెక్టు, వ్యర్థ పదార్థాల నిర్వహణ మరియు ప్లాస్టిక్ ప్రత్యామ్నాయం థీమ్ లో తొండూరు ఉన్నత పాఠశాల విద్యార్థులు షర్మిల మరియు హర్షవర్ధన్ ల ప్రాజెక్ట్, గ్రీన్ ఎనర్జీ థీమ్ లో ఇనగలూరు ఉన్నత పాఠశాల తొమ్మిదవ తరగతి విద్యార్థినిలు జలజ ,నవీనా ల ప్రాజెక్టు, అభివృద్ధి చెందుతున్న సాంకేతికత థీమ్ లో తొండూరు ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిదో తరగతి విద్యార్థులు సాయి అరుణ్ తేజ్ మరియు ప్రశాంత్ ల ప్రాజెక్టు వినోద గణిత నమూనా థీమ్ లో ఇనగలూరు ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు నరేంద్ర మరియు వంశీకృష్ణాల ప్రాజెక్టు ఆరోగ్యం పరిశుభ్రత టీం లో ఆరోగ్యం మరియు పరిశుభ్రత థీమ్‌లో మల్లెల ఉన్నత పాఠశాల ఎనిమిదవ తరగతి విద్యార్థులు అనిత మరియు సుమతి ల ప్రాజెక్టునీటి సంరక్షణ మరియు నిర్వహణ థీమ్‌లో ఇనగలూరు ఉన్నత పాఠశాలకు చెందిన బ్రహ్మహిత ప్రాజెక్టువ్యక్తిగత ప్రాజెక్టు విభాగంలో తొండూరు ఉన్నత పాఠశాల 9వ తరగతి విద్యార్థిని జయలక్ష్మి ,అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థిని తేజశ్రీ ల ప్రాజెక్టు, ఉపాధ్యాయుల ప్రాజెక్టు విభాగంలో ఇనగలూరు ఉన్నత పాఠశాలకు చెందిన సైన్స్ ఉపాధ్యాయుడు జగన్మోహన్ రావు ల ప్రాజెక్టు లు ఈనెల 20వ తేదీన కమలాపురం లో జరిగే జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన 2025 ఎంపిక అయ్యారని మండల విద్యాశాఖ అధికారి శివప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పెన్షనర్లు రాజంపేట అభివృద్ధిలో పాలు పంచుకోవాలి

రాజంపేట, డిసెంబర్ 17 ప్రభాతవార్త




పెన్షన్లు తమకున్న అపారమైన అనుభవాన్ని రాజంపేట అభివృద్ధికి వినియోగించి పని చేయాలని రాజంపేట సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన పిలుపునిచ్చారు. అభివృద్ధి, సీనియర్ సిటిజన్స్‌గా మీరిచ్చే సూచనలు ఎంతో విలువైనవి అని అన్నారు. రాజంపేట పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మొట్టమొదటిసారిగా బుధవారం పిల్లి పిచ్చయ్య అధ్యక్షతన ఆల్ ఇండియా పెన్షనర్స్ డేను స్థానిక సబ్ కలెక్టర్ సభా భవన్లో ఘనంగా నిర్వహించారు. ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ పెన్షన్ అసోసియేషన్ రాజంపేట తాలూకా యూనిట్ వారు ఏర్పాటు చేసిన పెన్షనర్స్ డే లో సబ్ కలెక్టర్ హెచ్ ఎస్ భావన ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ మాట్లాడుతూ పెన్షనర్స్ కు ఇవ్వాల్సిన గౌరవాన్ని ఇస్తాను. మీ సమస్యలు వినడానికి, పరిష్కరించడానికి ప్రాధాన్యత ఇస్తాను. పెన్షనర్స్ కూడా తమ అనుభవాలను రాజంపేట అభివృద్ధికి వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ ఎన్ ఈశ్వరయ్య,గౌరవ సలహాదారు ఓ. రామచంద్రయ్య, జీవి చలపతి జనరల్ సెక్రెటరీ, పి ఎల్లయ్య ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన రిటైర్డ్ ఉద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.